నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
RNI - TELTEL/2023/87644


**నీలగిరి నిత్యపద్యం**
ఆటవెలది

కత్తిపట్టు రాజు కాలమ్ము చేయగా
మరచిపోవునంట మహిని జనులు
కవితలల్లు కవియు కానరాకుండినా
మనసులందు నిలుచు మరుపు లేక

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు, కవి


**విలేకరులు కావలెను**


తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




సంచిక : 152 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శనివారం | 30-8-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00


# నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

- కాళేశ్వరం, బీసీ రిజర్వేషన్లపై చర్చ
- ఏర్పాట్లను సమీక్షించిన స్పీకర్



హైదరాబాద్,
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం నుంచి అంటే.. ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై చర్చించ నున్నారు. తొలిరోజు దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సంతాపం ప్రకటిస్తారు. నేటి నుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో నిర్వాహణ, వసతులు, భద్రతా -మిగతా 2 లో



## జపాన్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం

- చంద్రయాన్ మిషన్ కోసం కలసి పరిశోధనలు
- ప్రధాని పర్యటన సందర్భంగా రెండు దేశాల అంగీకారం

న్యూఢిల్లీ
అంతరిక్షరంగంలో గొప్ప విజయాలు సాధిస్తోన్న భారత్ కీలక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. చంద్రుడిపై పరిశోధనల కోసం చేపట్టే చంద్రయాన్-5 మిషన్ కోసం జపాన్‌తో కలిసి పనిచేయనుంది. ఇందుకోసం ఇరుదేశాల అంతరిక్ష సంస్థలు కలిసి పనిచేస్తాయని ప్రధాని మోదీ వెల్లడించారు. రెండు ఆసియా దేశాల మధ్య పెరుగుతోన్న వ్యూహాత్మక, శాస్త్రీయ భాగస్వామ్యానికి ఈ ప్రకటన నిదర్శనంగా కనిపిస్తోంది. ఆర్థిక సహకారం, ఆరోగ్యం, ఏఐ, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవడంపై ఇరు దేశాల ప్రధానులు ఈ పర్యటనలో భాగంగా ప్రధానంగా దృష్టిసారించారు. చంద్రయాన్-5 మిషన్ చంద్రుడి ఉపరితలం, పర్యావరణంపై శాస్త్రీయ అవగాహనను పెంచుతుందని భావిస్తున్నారు. జపాన్ తో కలిసి పనిచేయడం -మిగతా 2 లో



## లంబాడీ, సుగాలీ, బంజారాలు ఎస్టీలు కాదు

- వారిని జాబితా నుంచి తొలగించాలని పిటిషన్
- విచారణ చేపట్టిన సుప్రీం...
- కేంద్ర, రాష్ట్రాలకు నోటీసులు

న్యూఢిల్లీ,
లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలోనుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు కాగా, దీనిపై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. కేంద్రం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చటంపై గతంలో తెలంగాణ హైకోర్టులో తెల్లం వెంకట్రావు పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో హైకోర్టు -మిగతా 2 లో

# విద్యా బోధనలో నాణ్యత పెంచాలి

## అన్ని విద్యా సంస్థల్లో ఫేషియల్ రికగ్నేషన్

- మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు
- ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న వారిలో 90 శాతానికి పైగా బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే
- బాలికలకు మహిళా కౌన్సెలర్లను నియమించాలి
- విద్యాశాఖపై ఐసీసీలో సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని.. విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషినల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు మరింత పెంచాలని రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు- ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో లోటు-పాట్లను అరికట్టవచ్చన్నారు. విద్యాశాఖపై -మిగతా 2 లో






## తీరనున్న యూరియా కష్టాలు

- ఫలించిన రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
యూరియా కోసం ఎదురు చూస్తోన్న రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు శుభవార్త చెప్పారు. యూరియా సరఫరా కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలిస్తున్నాయని.. ఇందులో భాగంగానే వచ్చే రెండు రోజుల్లో గద్వాల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, -మిగతా 2 లో



## భారత్ మూల్యం చెల్లించుకుంటోంది..

- త్వరలో మీకు అదే గతి..
- రష్యా ఆయిల్ కొనుగోళ్లపై అమెరికా సెనేటర్

న్యూఢిల్లీ,
అమెరికా సెనేటర్ లిండ్సే గ్రాహం సంచలన వ్యాఖ్యలు చేశారు. రష్యాకు మద్దతిచ్చి భారత్ మూల్యం చెల్లించుకుంటోందని వ్యాఖ్యానించారు. మిగతా దేశాలు కూడా త్వరలోనే భారీ మూల్యం చెల్లించుకుంటాయని హెచ్చరించారు.రష్యా నుంచి డిస్కౌంట్‌పై చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా 50 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకే భారత్‌పై సెకండరీ టారిఫ్‌లు విధించినట్లు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇటీవలే తెలిపారు. ఈ వ్యవహారంపై అమెరికా సెనేటర్ లిండ్సే గ్రాహం తాజాగా స్పందించారు. ఈ మేరకు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న దేశాలకు కీలక హెచ్చరికలు చేశారు. భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలు రష్యా నుంచి చౌకగా చమురు -మిగతా 2 లో

## 21 ఏళ్ల వయసులోనే రాజకీయ ఆలోచనలు

- కమ్యూనిస్ట్ భావజాలం ప్రభావంతో ముందుకు
- 2019 ఎన్నికల్లో ఓటమి వల్ల గుణపాఠం
- విశాఖలో 'సేనతో సేనాని' కార్యక్రమంలో పవన్



విశాఖపట్టణం,
తాను 21 సంవత్సరాల వయసులోనే రాజకీయ ఆలోచనలు మొదలుపెట్టాను అని, అప్పుడే కమ్యూనిజం చదివాను అని ఏపీ డిప్యూటీ- సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయినందుకు ఆనందంగా ఫీల్ అయ్యాను అని, ఆ భగవంతుడు కష్టాలు ఎలా ఉంటాయో తనకు చూపించాడన్నారు. ఏ పని ఎందుకు చేస్తానో తన కారణాలు తనకు ఉంటాయని, కొన్ని కఠినమైన -మిగతా 2 లో

## దెబ్బతిన్న పంచాయితీరాజ్ రోడ్ల పునరుద్ధరణ

- తాత్కాలిక మరమ్మత్తుల కోసం రూ.22.71 కోట్లు
- శాశ్వత మరమ్మత్తుల కోసం రూ.352 కోట్లు అవసరం
- పంచాయితీ అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష



హైదరాబాద్, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
రాష్ట్రంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంచాయతీరాజ్ రహదారులను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలకు రహదారులు దెబ్బతిన్న నేపథ్యంలో సీతక్క పంచాయతీరాజ్ ఇఎన్‌సి ఎన్.అశోక్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో శుక్రవారం టెలికాన్ఫరెన్స్ -మిగతా 2 లో

## ఉత్తరాఖండ్‌లో మరోమారు క్లౌడ్ బరస్ట్

కుండపోత వర్షాలతో పలు గ్రామాలు అతలాకుతలం



న్యూఢిల్లీ,
ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలతో వాగులు, వంకలు, నదులు పొంగిపొర్లు తున్నాయి. ఉత్తరాఖండ్ లోని రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కురుస్తున్న కుండపోత వర్షం పలు గ్రామాలను ముంచెత్తుతోంది. ఉత్తరాఖండ్‌లో తాజాగా మరోసారి క్లౌడ్ బరస్ట్ సంభవించింది. ఈ విపత్తులో పలువురు ప్రాణాలు కోల్పోగా పలుచోట్ల ఇళ్లు కూలడంతో పదుల సంఖ్యలో ప్రజలు శిథిలాల కింద చిక్కుకున్నారు. మోపాటా ప్రాంతంలో భారీ వరదల్లో ఇద్దరు కొట్టుకుపోగా.. పశువుల కొట్టం కూలడంతో దాదాపు 20 పశువులు జలసమాధి అయ్యాయి. మేఘ విస్ఫోటం కారణంగా రుద్రప్రయాగ్‌లోని అలకనంద, మందాకిని నదుల నీటి మట్టాలు భారీగా పెరుగుతున్నాయి. రుద్రప్రయాగ్‌లోని హనుమాన్ ఆలయం పూర్తిగా వరద నీటిలో మునిగిపోయింది. -మిగతా 2 లో

# జిఎస్టీ రేట్ రేషనైలేజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం




## రాష్ట్రాలు బలపడితేనే..దేశం పటిష్టంగా ఉంటుంది

- జిఎస్టీ నష్టాలకు కేంద్రమే ప్రత్యామ్నాయం చూడాలి
- తెలంగాణ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క డిమాండ్

న్యూఢిల్లీ, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
:రేట్ రేషనలైజేషన్ పేరుతో రాష్ట్రాలకు రెవెన్యూ తగ్గే ప్రమాదం ఉందని డిప్యూటీ-సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఫెడరల్ స్ఫూర్తితో కేంద్రం వ్యవహరించాలని అన్నారు. ఢిల్లీలో జరిగిన సమావేశంలో జిఎస్టి రేషనలైజేషన్ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు బాగేంటేనే.. దేశం బాగుంటుందని తెలియజేశారు. రేషనలైజేషన్ ను ఆహ్వానిస్తూనే రాష్ట్రాలకు జరిగే నష్టానికి..పరిహారం చెల్లించే మార్గాలను -మిగతా 2 లో

## ఆర్థిక పరిస్థితిపై తప్పుదోవ పట్టిస్తున్న ప్రభుత్వం

- కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి రాష్ట్ర రుణభారాన్ని ఎక్కువ చేసి చూపిస్తుంది
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలని డిమాండ్
- ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్ ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. రాష్ట్రం ప్రతి నెలా రూ.7,000 కోట్ల రుణ వడ్డీ చెల్లిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అయితే, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) -మిగతా 2 లో

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
శనివారం 30 ఆగస్టు 2025

## నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

(మొదటి తరువాయి)

ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసుశాఖ ఉన్నతాధికారుల తో శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముందస్తు సమావేశం నిర్వహించారు. శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ- చైర్మన్ శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్ ,లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెక్రటరీ రఘునందన్ రావు, అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్)- రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్)- శివలింగయ్య హాజరయ్యారు. హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ- రవి గుప్తా, మహేష్ భగవత్, విక్రమ్ సింగ్ మాన్, సైబరాబాద్,రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ ఐజి- కార్తికేయ, అసెంబ్లీ ఛీఫ్ మార్షల్- కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డిలు హాజరయ్యారు.

## జపాన్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం

(మొదటి తరువాయి)

ద్వారా అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించుకునే వీలు కలగనుంది. ఇదిలాఉంటే.. చంద్రుడిపై పరిశోధనల కోసం చేపట్టే చంద్రయాన్-5 మిషన్‌కు కొన్నినెలల క్రితం కేంద్రం ఆమోదం తెలిపింది. 2023లో ప్రయోగించిన చంద్రయాన్-3లో భాగంగా 25 కిలోల ప్రజ్ఞాన్ రోవర్‌ను జాబిల్లిపై దించామని ఆ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ పేర్కొన్నారు. చంద్రయాన్-5లో మాత్రం 250 కిలోల రోవర్‌ను చంద్రుడి ఉపరితలంపై ల్యాండ్ చేస్తామన్నారు. జపాన్‌తో కలిసి ఈ ప్రాజెక్టును చేపడతామని వెల్లడించారు. ఇప్పుడు దీనిపై మోదీ స్వయంగా ప్రకటన చేశారు. ఇక, జాబిల్లి నుంచి నమూనాలను భూమికి రప్పించేందుకు ఉద్దేశించిన చంద్రయాన్-4 మిషన్‌ను 2027లో ప్రయోగించనున్నారు.

## తీరనున్న యూరియా కష్టాలు

(మొదటి తరువాయి)

మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లికి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని తెలిపారు. 2025, సెప్టెంబర్ మొదటి వారంలోగా గంగవరం, దామ్ర, కరాయికల్ పోర్టుల నుంచి మరో 29,700 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని చెప్పారు. పోర్టుల నుంచి ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్ నగర్, గజ్వేల్ ప్రాంతాలకు యూరియా చేరుకుంటుందని.. అక్కడి నుంచి డిమాండ్ పరంగా జిల్లాలకు పంపిణీ చేస్తామని తెలిపారు. గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షం కురిసిన విషయం తెలిసిందే. ఈ వర్షానికి రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో తీవ్రంగా పంట దెబ్బతిన్నది. ఈ క్రమంలో శక్రవారం సాయంత్రంలోగా పంట నష్టంపై సమగ్ర నివేదిక అందించాలని అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. బృందాలుగా ఏర్పడి జిల్లాలలో పర్యటించి, పంట నష్టం వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు వరద ప్రభావిత జిల్లా కలెక్టర్లతోమంత్రి తుమ్మల మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ఒత్తిడి వల్ల కేంద్ర ప్రభుత్వం యూరియాను సరఫరా చేసిందని పేర్కొన్నారు. యూరియా కొరతతో కొంతమంది రాజకీయలు చేశారని మండిపడ్డారు. యూరియాను త్వరలోనే అన్ని జిల్లాలకు సరఫరా చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా సాయంత్రం వరదల పంట నష్టంపై సమావేశం నిర్వహిస్తారని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

## భారత్ మూల్యం చెల్లించుకుంటోంది..

(మొదటి తరువాయి)

కొనుగోలు చేసి ఉక్రెయిన్‌పై మాస్కో యుద్ధాన్ని ముందుకు తీసుకెళ్తున్నాయని విమర్శించారు. ఈ చర్యల కారణంగా అమాయకపు ప్రజలు, పిల్లలు మరణిస్తుంటే.. మీరు ఎలా ఫీలవుతున్నారు..? అంటూ ప్రశ్నించారు. రష్యా చమురు కొనుగోలు ఫలితంగా భారత్ ఇప్పటికే మూల్యం చెల్లించుకుంటోందని వ్యాఖ్యానించారు. మాస్కోతో వ్యాపారం కొనసాగిస్తే ఇతర దేశాలకు కూడా త్వరలోనే ఇలాంటి పరిణామాలే ఎదురవుతాయని లిండ్సే గ్రాహం తీవ్రంగా హెచ్చరించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. కీవ్‌పై రష్యా క్షిపణి దాడిలో 23 మంది ఉక్రెయిన్ వాసులు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో లిండ్సే వ్యాఖ్యలు రావడం గమనార్హం.

## దెబ్బతిన్న పంచాయితీరాజ్ రోడ్ల పునరుద్ధరణ

(మొదటి తరువాయి)

నిర్వహించారు. దెబ్బతిన్న రహదారుల వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 1291 ప్రాంతాల్లో రహదారులు, కల్వర్టులు దెబ్బతిన్నట్లు- ఇంజినీరింగ్ అధికారులు మంత్రికి నివేదించారు. వీటి తాత్కాలిక మరమ్మత్తుల కోసం రూ.22.71 కోట్లు-, శాశ్వత మరమ్మత్తుల కోసం రూ.352 కోట్లు-, మొత్తంగా గ్రామీణ రహదారుల పునరుద్ధరణకు రూ.374.71 కోట్లు- అవసరమని ప్రాథమికంగా అంచనా వేసినట్లు- తెలిపారు. మొత్తం 22 గ్రామాలకు రాకపోకలు దెబ్బతినగా, వాటిలో 14 గ్రామాలకు తాత్కాలికంగా రహదారులను పునరుద్ధరించామని వెల్లడించారు. మిగిలిన గ్రామాలకు పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నట్లు- ఇఎన్‌సి అశోక్ మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజలకు రవాణా ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా రహదారుల పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. రాకపోకలు పూర్తిగా దెబ్బతిన్న గ్రామాలకు యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. వర్షాలకు తడిచి కూలే ప్రమాదం ఉన్న పంచాయతీరాజ్ భవనాలను తక్షణం ఖాళీ చేయించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు వేగంగా చేపట్టాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## జిఎస్టీ రేట్ రేషనైలేజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం

(మొదటి తరువాయి)

కేంద్రం ఆలోచించాలని కోరారు. సెప్టెంబర్ 3న మరోసారి ఢిల్లీలో 8 రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, జిఎస్టి కౌన్సిల్ సమావేశంలో తమ డిమాండ్లు లేవనెత్తాలని కేంద్రం నిర్ణయం తీసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు. జీఎస్టీ సంస్కరణలతో తెలంగాణ రాష్ట్రానికి రూ.7వేల కోట్లు- నష్టం వస్తుందని అంచనా ఉన్నట్లు- మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దిల్లీలో జరిగిన 'జీఎస్టీ సంస్కరణలపై ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రాల సమావేశం'లో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ తరపున భట్టి విక్రమార్క హాజరుకాగా.. తమిళనాడు, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఝార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరయ్యారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే నష్టానికి పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా మంత్రులు డిమాండ్ చేశారు. కొత్త జీఎస్టీ ప్రతిపాదనలతో మొత్తంగా రూ.2లక్షల కోట్ల వరకు నష్టం వాటిల్లుతుందని అంచనా వేశారు. జీఎస్టీ కౌన్సిల్ భేటీలో తమ ప్రతిపాదనలు సమర్పిస్తామని చెప్పారు.

## విద్యా బోధనలో నాణ్యత పెంచాలి

(మొదటి తరువాయి)

ఐసీసీలో సీఎం సమిక్ష నిర్వహించారు. విద్యాశాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వేర్వేరు విభాగాలు చేపట్టడం సరికాదని సీఎం అభిప్రాయపడ్డారు. నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలు, పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనం కోసం ఒకే విభాగం కింద ఉండాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని.. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. కంటైనర్లపై సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సూచించారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అవసరమైతే కాంట్రాక్టు పద్ధతిలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని సీఎం ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని... ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని సీఎం అన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని.. కం-టైనర్లపైన సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సీఎం తెలిపారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులకు సంబంధించిన బిల్లులు తక్షణమే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని బాలికలకు వివిధ అంశాలపై కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించాలని సీఎం సూచించారు. విద్యా రంగంపై పెడుతున్న ఖర్చును తాము ఖర్చుగా కాక పెట్టు-బడిగా చూస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. యంగ్ ఇండియా ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లతో పాటు- విద్యా రంగం అభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితిలో లేకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారని సీఎం తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న వారిలో 90 శాతానికి పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే ఉన్నారని, ఈ విషయాన్ని నిర్ధారించేందుకు గత పదేళ్లలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన వారి వివరాలపై నివేదిక రూపొందించాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీ, సుగాలీ, బంజారాలు ఎస్టీలు కాదు

(మొదటి తరువాయి)

నిర్ణయాన్ని సవాలు చేస్తూ తెల్లం వెంకట్రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. లంబాడీ, సుగాలీ, బంజారాలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మెరుగైన స్థానంలో ఉన్నారని పిటీషన్‌లో తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. వారిని ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల కోయ సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. శుక్రవారం జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు ధర్మాసనం కేంద్రం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఎస్టీ జాబితా నుంచి వారిని తొలగించాలని కోరుతూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, మాజీ ఎంపీ సోయం బాపురావు, మరికొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ల తరపున సుప్రీం కోర్టులో సీనియర్ అడ్వకేట్ అల్లంకి రమేష్ పిటిషన్ దాఖలు చేశారు. బంజారా, లంబాడాలు, సుగాలీలు గిరిజనులు కారని, 1976 వరకు ఉమ్మడి ఏపీలోని తెలంగాణ జిల్లాల్లో వారిని ఎస్టీలుగా పరిగణించలేదని, ఇతర రాష్ట్రాల నుంచి వారు తెలంగాణకు వచ్చి, అప్పటి నుంచి గిరిజనుల హక్కులను కొల్లగొడుతున్నారని పిటిషనర్లు తమ పిటిషన్ లో పేర్కొన్నారు. వాస్తవానికి మొదట బంజారా, లంబాడా, సుగాలీలు బిసి జాబితాలో ఉన్నారని కోర్టులో వేసిన పిటిషన్ లో తెలిపారు. పిటిషన్ విచారణ జరిపిన సుప్రీంకోర్టు జస్టిస్ జె కె మహేశ్వరి, జస్టిస్ బిష్ణోయ్ ధర్మాసనం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీ-సులు జారీ చేసింది. పూర్తి వివరాలతో రిజైండర్ దాఖలు చెయ్యాలని ఆదేశాలు జారీ చేసింది.

## 21 ఏళ్ల వయసులోనే రాజకీయ ఆలోచనలు

(మొదటి తరువాయి)

నిర్ణయాలు కూడా తాను తీసుకోగలను అని తెలిపారు. సినిమా వలనే తాను ఇంత మందికి చేరువయ్యాను అని పవన్ స్పష్టం చేశారు. విశాఖలో 'సేనతో సేనాని' కార్యక్రమం జరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రెండో రోజు జనసైనికులు, వీర మహిళలతో పవన్ సమావేశం అయ్యారు.జనసైనికులు, వీర మహిళల సమావేశంలో జనసేనాని పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... 'గత ప్రభుత్వం డబ్బులు పోగేసుకుంటే.. నేను మాటలు పోగేసుకుంటున్నాను. చూడటానికి నేను మీకు దూరంగా ఉన్నా. జనసేన పార్టీలో భావజాలం మన అందరినీ దగ్గర చేసింది. మొదట్లో ఉద్దానం సమస్య నాకు తెలియదు. కొంతమంది నా దృష్టికి తీసుకొచ్చారు. ఉద్దానం లాంటి సమస్య పరిష్కారం కావాలి అంటే సోషియో పొలిటికల్ కమిట్‌మెంట్ కావాలి. నా దృష్టికి ఏదైనా సమస్య వస్తే దాన్ని లాజికల్ ఎండ్ వరకు తీసుకెళ్తా. ఉద్దానం సమస్య పైనా అలాగే పని చేశాం' అని చెప్పారు. సినిమా వలనే నేను ఇంత మందికి చేరువయ్యాను. నేను ఎవరినీ కలవను అని అనుకుంటారు.. అది ఫిజికల్లీ ఇంపాసిబుల్. పార్టీ పెట్టిన కొత్తలో జనం తాకిడి.. ఓ సినిమా ఫంక్షన్ మాదిరి ఉండేది. నా భావాలేంటి, వీళు ఇలా మీద పడిపోతున్నారేంటి అనుకునేవాడిని. జనం మీద పడడం నాకు పెద్ద అడ్డంకిగా మారింది. అన్నా మీకోసం కోసుకున్నాం, రక్తం చిందించాం అంటే అది మీ పర్సనల్. 2019 ఎన్నికల్లో ఓడిపోయినందుకు ఆనందంగా ఫీల్ అయ్యాను. భగవంతుడు నాకు కష్టాలు ఎలా ఉంటాయో చూపించాడు. 2019లో చాలా అవమానకరమైన ఓటమి చెందాను. ఏ పని ఎందుకు చేస్తానో నా కారణాలు నాకు ఉంటాయి. కొన్ని కఠినమైన నిర్ణయాలు కూడా తీసుకోగలను' అని పవన్ కళ్యాణ్ తెలిపారు. నా 21 సంవత్సరాల వయసులోనే రాజకీయ ఆలోచనలు మొదలుపెట్టాను, కమ్యూనిజం చదివాను. 2019లో ఓడిపోయినప్పుడు అందరూ నవ్వుతారని నాకు తెలుసు. ఓడిపోయాక మిగతా వారిని ట్రాక్లో పెట్టడానికి చాలా కష్టపడ్డాను. అవమానాలు పడేవాడు, ఆశలు గుండె నిండా నింపుకున్నవాడు ముందుకు వెళ్లలేడు. ఆశయాలు గుండెల్లో నింపుకుంటేనే ముందుకెళ్తారు. 2019 ముందు నాదెండ్ల మనోహర్ మాజీ స్పీకర్, జనసేన పీఏసీ చైర్మన్ మాత్రమే. కానీ ఇప్పుడు మంత్రి అయ్యారు, ఆ స్థాయికి మనం ఎదిగాం. జనసేన ఆడవాళ్లు పేరంటాలకు వచ్చేవారు కాదు, పోరాటాల కోసం ముందుకు వెళ్లేవారు. వీర మహిళలకు కత్తి స్వామి నేర్పించాలని అనిపిస్తుంది. ఒక్కోసారి క్లాసులు పెడదామని కూడా అనిపించింది' అని జనసేనాని పవన్ చెప్పుకొచ్చారు. ఉదయం పార్టీ ఆవిర్భావం నుండి కష్టపడి పనిచేసిన ముఖ్య కార్యకర్తలతో పవన్ సమావేశమయ్యారు. మధ్యాహ్నం జనసైనికులు, వీరమహిళలు, పార్టీ అనుబంధ విభాగాల ప్రతినిధులతో భేటీ- అయ్యారు. పార్టీ అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణ, కూటమి సహకారం వంటి అంశాలపై చర్చించి.. వారి వద్ద నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు.

## ఆర్థిక పరిస్థితిపై తప్పుదోవ పట్టిస్తున్న ప్రభుత్వం

(మొదటి తరువాయి)

నివేదిక ఈ వాదన తప్పు అని తేల్చిందని స్పష్టం చేశారు. వాస్తవానికి, గత నాలుగు నెలల్లో సగటు-నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ.2,300 కోట్లు-మాత్రమేనని (4 నెలల్లో రూ.9,355 కోట్లు-) పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర రుణభారాన్ని ఎక్కువ చేసి చూపిస్తుందని విమర్శించారు. తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టించే ఈ దుష్ప్రచారాన్ని వెంటనే ఆపాలని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రజల జీవనం స్తంభించిపోయిందని కెటిఆర్ అన్నారు. ఈ వర్షాల వల్ల పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తినష్టం జరిగిందని, ప్రజలు సహాయం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా, విలాసవంతమైన, లాభదాయకమైన ప్రాజెక్టులపై సమీక్షలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. రూ.3,50,000 కోట్ల 2036 ఒలింపిక్స్ నిర్వహణ, రూ.1,50,000 కోట్ల మూసీ సుందరీకరణ, రూ. 225 కోట్ల హైదరాబాద్ బీచ్ ప్రాజెక్టుల గురించి చర్చలు జరుపుతున్నారని పేర్కొన్నారు. ప్రజల గోడును గాలికొదిలేసి, డబ్బు సంపాదించే పనులపైనే రేవంత్ అండ్ కో దృష్టి పెట్టిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గు లేకుండా వ్యవహరిస్తుందని, ఇది ప్రజా పాలన కాదని ట్వీట్ చేశారు. కష్టాలను అధిగమించి మనకు స్ఫూర్తినిచ్చిన అద్భుతమైన క్రీడాకారులను మనం గౌరవించుకోవాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్ చంద్ జయంతిని గుర్తు చేసుకుంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు. ఆటలు మనకు సహకారం, పోరాట స్ఫూర్తిని నేర్పిస్తాయని అన్నారు.

## ఉత్తరాఖండ్‌లో మరోమారు క్లౌడ్ బరస్ట్

(మొదటి తరువాయి)

వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటంతో 180కి పైగా రోడ్లు మూసుకుపోయాయి. కేదార్‌నాథ్ లోయలోని లారా గ్రామాన్ని పట్టణంతో కలిపే వంతెన కొట్టుకుపోవడంతో ఆ గ్రామానికి పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాల దృష్ట్యా, రుద్రప్రయాగ్, బాగేశ్వర్, చమోలి, హరిద్వార్ మొదలైన జిల్లాలోని విద్యాలయాలను మూసివేశారు. ఉత్తరాఖండ్‌లో భారీ వరదలు సృష్టిస్తున్న కల్లోలంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్పందిస్తూ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. రుద్రప్రయాగ్‌లోని బాసుకేదర్ తహసీల్, చమోలి జిల్లాలోని దేవల్ ప్రాంతంలో మేఘ విస్ఫోటం కారణంగా అనేక కుటు-ంబాలు వరదల్లో చిక్కుకుపోయాయన్నారు. నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో సహాయక చర్యలకు ఆటంకాలు ఎదురవుతున్నాయన్నారు. వరద ప్రవాహం ప్రమాదస్థాయికి చేరువలో ఉండటంతో పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి అధికారులు తగిన చర్యలు తీసుకుంటు-న్నారని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు వరద ప్రవాహాన్ని అంచనా వేస్తూ లోతట్టు-ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారని తెలిపారు. వరద ప్రవాహ ధాటికి ప్రజలు, అడవుల్లోని మూగజీవాలు సైతం భారీస్థాయిలో మృతిచెందుతున్నట్లు- అటవీ అధికారులు పేర్కొన్నారు. వరదల్లో గల్లంతైన వారి గురించి కచ్చితమైన సమాచారం లేకపోయినా చాలామంది ఆచూకీ తెలియడం లేదని అధికారులు తెలిపారు. ఆకస్మిక వరదలతో తప్పించుకొనే మార్గం లేకపోయిందని వివరించారు. ఇటీ-వల ఉత్తరాఖండ్‌లోని రాంనగర్ పెద్ద కాలువలో వరద నీటి ధాటికి చిరుత పులి కొట్టు-కుపోతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గ్రామాలలోని జంతువులు, పశువులు సైతం భారీ సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నాయి.

## 2025 ఆగస్టు 30, శనివారం తెలుగు పంచాంగం




మాసం - పక్షం
భాద్రపద మాసం
శుక్లపక్షం
తిథి
శుక్ల సప్తమి: ఆగస్టు 29 ఉదయం 09:43 నుండి
ఆగస్టు 30 ఉదయం 10:57 వరకు
శుక్ల అష్టమి: ఆగస్టు 30 ఉదయం 10:57 నుండి
ఆగస్టు 31 మధ్యాహ్నం 12:26 వరకు
నక్షత్రం
విశాఖ: ఆగస్టు 29 ఉదయం 10:47 నుండి ఆగస్టు
30 మధ్యాహ్నం 12:22 వరకు
అనూరాధ: ఆగస్టు 30 మధ్యాహ్నం 12:22 నుండి ఆగస్టు 31 మధ్యాహ్నం 1:59 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:27 - 5:13
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:55 - 12:45
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 9:00 - 10:30
యమగండం: ఉదయం 1:30 - 3:00
దుర్ముహూర్తం: ఉదయం 6:09 - 7:01 ఽ ఉదయం 7:41 - 8:33
వర్జ్యం: రాత్రి 12:48 - 2:37

# కోలాన్‌గూడలో మూగజీవాలకు ముప్పు..

రైతుల ఆందోళన



**కందుకూర్, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూర్ మండల కేంద్రానికి చెందిన కోలాన్‌గూడ గ్రామంలో వ్యవసాయ భూముల్లో ట్రాన్స్ఫారమ్ మరియు కరెంట్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతూ ఉండటంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక కౌలుకు తీసుకున్న పొలంలో వ్యవసాయం చేస్తున్న రైతు, "ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియదు. మూగజీవాలకు రక్షణ లేకుండా పోతుంది. ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా స్పందన లేదు" అని ఆవేదన వ్యక్తం చేశాడు. గ్రామస్తులు మాట్లాడుతూ, "వైర్లు కిందికి వేలాడుతున్నాయి. ట్రాన్స్ఫారమ్ చుట్టూ ఎలాంటి భద్రతా చర్యలు లేవు. వెంటనే స్పందించి వాటిని తొలగించాలి. లేకపోతే పై అధికారుల దృష్టికి తీసుకెళ్తాం" అని హెచ్చరించారు.ఇలాంటి సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి, మూగజీవాలకు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# వనపర్తిలో పునర్నిర్మించిన డీసీసీబీ బ్రాంచ్ ప్రారంభం

- ఎమ్మెల్యే
- సహకార వ్యవస్థ బలపడితే గ్రామాల అభివృద్ధి చెందుతాయి - కలెక్టర్ ఆదర్శ సురభి
- రైతులకు వేగవంతమైన సేవలు అందించడం కొరకే పునర్ నిర్మాణం- డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి



**వనపర్తి,ఆగస్టు 29(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
వనపర్తి జిల్లా కేంద్రంలో పునర్నిర్మించిన జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ (డీసీసీబీ) మహబూబ్‌నగర్ -వనపర్తి బ్రాంచ్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో వనపర్తి శాసనసభ్యులుతూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, జిల్లా డీసీసీబీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డిపాల్గొని బ్యాంకు భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సహకార బ్యాంకులు గొప్ప స్థంబమని, వ్యవసాయ రుణాలు, పంటల కోసం అవసరమైన ఆర్థిక సాయం అందించడంలో డీసీసీబీ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఆధునిక సదుపాయాలతో పునర్నిర్మించిన ఈ బ్రాంచ్ ద్వారా మరింత పారదర్శకత, వేగవంతమైన సేవలు రైతులకు అందుతాయని పేర్కొన్నారు. సహకార వ్యవస్థ బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టమవుతుందని విశదీకరించారు.

# జనహిత మార్నింగ్ వాక్ తో మారనున్న పల్లెలరాత

-సమృద్ధిగా ఉపాధి. శరవేగంగా అభివృద్ధి.
- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.



**దేవరకొండ, ఆగస్టు 29(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా డిండిమండల కేంద్రంలో జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలో ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖల అధికారులతో కలసి పర్యటించి,గ్రామ ప్రజలకు నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అక్కడిక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా సమస్యలు తెలుసుకోవడం, తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించడం, ప్రజాక్షేత్రంలోకి అధికారులను తీసుకువెళ్లడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. పేద ప్రజలకు అండగా,ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్లతో పేద ఇంటి కల సహకారం అయింది అని హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు.డిండి మండల కేంద్రంలోని దర్గా వీధిలో నూతనంగా 13లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ పూర్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జమున మాధవరెడ్డి, మండల అధ్యక్షుడు రాజేష్ రెడ్డి, మండలబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వేంకటేశ్వరరావు, నాగార్జున రావు,మాజీ సర్పంచ్ సాయమ్మకాశన్న,గడ్డమీదిసాయి, డాక్టర్ వేంకటేష్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా కోచింగ్ సెంటర్లు

-తక్షణ చర్యలపై డిమాండ్



**దేవరకొండ, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దేవరకొండ, కొండమల్లెపల్లి పట్టణాల్లో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా కోచింగ్ సెంటర్లు విచ్చలవిడిగా నడుస్తున్నాయని బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ ఆరోపించారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎలాంటి ప్రభుత్వ గుర్తింపు లేకుండా పేద విద్యార్థుల నుంచి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ, హాస్టల్ పేరిట దందా సాగిస్తున్నారని తెలిపారు. సైనిక్, నవోదయ, గురుకుల కోచింగ్ పేర్లతో విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారని విమర్శించారు. నిమ్మకు నిరెత్తినట్టు వ్యవహరిస్తున్న అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన, తక్షణమే చర్యలు తీసుకొని కోచింగ్ సెంటర్లు మూసివేయాలని డిమాండ్ చేశారు.

# విఘ్నేశ్వర పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు



**కూకట్పల్లి, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కూకట్పల్లి నియోజకవర్గంలోని అయ్యప్ప కన్స్ట్రక్షన్ కార్యాలయంలో విఘ్నేశ్వర పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే బి. సంజీవరావు, వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాషిపాక యాదగిరి, 121వ డివిజన్ సీనియర్ నాయకుడు కుమార్ యాదవ్, మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా ఎస్సీ విభాగం జాయింట్ కన్వీనర్ కావలి చెన్నయ్య, జిఎంకే వెంచర్ అధ్యక్షులు అజయ్ చోప్రా, సురేందర్ రెడ్డి, శేఖర్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ, "ప్రతి ఆరంభం విఘ్నేశ్వరుని ఆశీస్సులతో జరగాలి అనే విశ్వాసంతో ఈ పూజ నిర్వహించాం. ప్రజల ఆశీస్సులు, భగవంతుని కృపతో ప్రజాసేవలో ముందుకు సాగేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది" అని తెలిపారు.

# యూరియా కొరతకు కేంద్రమే కారణం

పాండురంగా రెడ్డి



**కందుకూరు, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే యూరియా కొరతకు కారణమని మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు అందుగుల సత్యనారాయణ, ఉండెల బాబురావు, సభావట్ గణేష్ నాయక్, ఏకుల మహేందర్ కురుమలు మాట్లాడుతూ, కేంద్రం రాష్ట్రానికి కేటాయించిన 3.94 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి యూరియాలో కేవలం 2.10 లక్షల టన్నులే సరఫరా చేయడం, రామగుండం ఆర్ఎఫ్‌సిఎల్‌లో 78 రోజుల ఉత్పత్తి నిలిపివేత వల్ల 2.58 లక్షల మెట్రిక్ టన్నుల లోటు ఏర్పడిందని వివరించారు. బీజేపీ-బీఆర్ఎస్ కుమ్మక్కుతో కాంగ్రెస్‌ను తప్పుగా చిత్రీకరించడం, రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి హానికరమని వారు విమర్శించారు. "దేశవ్యాప్తంగా యూరియా కొరత ఉన్నప్పటికీ, తెలంగాణలో మాత్రమే సమస్య ఉందన్న బీజేపీ నేతల వాదన అసత్యం" అని పాండురంగా రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి నుంచి ప్రతి నెలా కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాతో చర్చలు జరిపిన విషయాన్ని, కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటులో సమస్యను లేవనెత్తిన విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని సూచించారు. గతంలో రైతులకు ఉచిత ఎరువులు ఇస్తామన్న హామీలు, రైతులపై జరిగిన దాడులు, ధాన్యం కొనుగోలు సమస్యలను గుర్తుచేస్తూ, బీఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలని పాండురంగా రెడ్డి హితవు పలికారు.

# ప్రజా సమస్యలపై ఎమ్మార్వోకు బీజేపీ వినతిపత్రం



**నాగర్‌కర్నూల్, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై స్పందన కోరుతూ, బీజేపీ రూరల్ మండల జనరల్ సెక్రటరీలు గోపాల బాల మల్లయ్య, కొమ్ముల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "రైతులకు సకాలంలో యూరియా అందించకుండా కృత్రిమ కొరత సృష్టించి, డిఎపి సరఫరాను పక్కదారి పట్టించిన వారిపై చర్యలు తీసుకోకుండా కేంద్రంపై నిందలు మోపడం సరికాదు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేయాలి" అని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, గ్యాస్ సిలిండర్ వంటి హామీలు కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే అందిస్తున్నారని, వితంతు పింఛన్ల విషయంలో రూ.2000కు బదులుగా రూ.4000 ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. ఇటీవల భారీ వర్షాల కారణంగా మండలంలోని గ్రామాల్లో రోడ్లు, బ్రిడ్జిలు లేక రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని, తక్షణమే మౌలిక వసతుల పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్రీశైలం, జిల్లా జనరల్ సెక్రటరీ నాగేందర్ గౌడ్, సీనియర్ నాయకులు పోల్దాస్ రాము, టౌన్ అధ్యక్షుడు చవ్వా ప్రమోద్ కుమార్, ఆఫీస్ సెక్రటరీ చందు, రాజ రామేశ్వర రావు, బొట్టు శ్రీను, కరుకొండ శ్రీనివాస్ గౌడ్, మంతటి బాలస్వామి, పెద్దబాబు, శేఖర్, శివ, రాము తదితరులు పాల్గొన్నారు.

# విశాఖపట్నం రుషికొండ ప్యాలస్ భవనాల పరిశీలన

**టీ. నర్సాపురం. ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విశాఖపట్నంలోని రుషికొండ ప్యాలస్ భవనాలను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీకి చెందిన ఎమ్మెల్యే, ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భనలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కూడా భాగస్వామ్యం అయ్యారు. రుషికొండ ప్యాలస్ నిర్మాణం,ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్ వినియోగంపై ఉపముఖ్యమంత్రితో కలిసి సమీక్షించారు. ప్రజలకు ప్రయోజనం కలిగేవిధంగా, పారదర్శకంగా, త్వరితగతిన పనులు పూర్తి కావాలని ఎమ్మెల్యే బాలరాజు అభిప్రాయపడ్డారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా హీరో సుమన్ పోటీ చేయాలి

**-గంధం సుమన్ మాదిగ**



**హైదరాబాద్, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సినీ నటుడు సుమన్ ఎమ్మెల్యేగా పోటీ చేయాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం సుమన్ మాదిగ డిమాండ్ చేశారు. బంజారాహిల్స్‌లో జరిగిన కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని హీరో సుమన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా గంధం సుమన్ మాట్లాడుతూ, "సినీ రంగంలో వైవిధ్యమైన పాత్రలతో ప్రజల మనసుల్లో స్థానం సంపాదించిన సుమన్ గారు, ప్రజా సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్నారు. దళిత, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఆయనకు మద్దతు ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తారు" అని పేర్కొన్నారు.రాజకీయ పార్టీలకు ఆయనకు టికెట్ ఇవ్వాలని కోరుతున్నామని, ప్రజల ఆశీస్సులతో సమాజ సేవలో మరింత ముందుకు సాగేందుకు ఇది సరైన అవకాశం అని గంధం కార్తీక్ తదితరులు అభిప్రాయపడ్డారు.

# యూరియా కొరతకు కేంద్రమే కారణం

**యాట గీత నరసింహ**



**ఆమనగల్లు, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్రానికి సరిపడా యూరియా సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, తమ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు వేస్తోందని ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ ఛైర్పర్సన్ యాట గీత నరసింహ ముదిరాజ్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "దేశ అవసరాలకు తగినంత ఉత్పత్తి, దిగుమతులు లేకపోవడం వల్లే యూరియా కొరత ఏర్పడింది. కేంద్రం నిర్లక్ష్యాన్ని రాష్ట్రంపై నెట్టే ప్రయత్నం చేస్తోంది. రైతుల కష్టాలను తక్కువ చేసి, రాజకీయ లబ్ధి కోసం దుష్ప్రచారం చేస్తోంది" అని పేర్కొన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఈ ఖరీఫ్ సీజన్‌కు తెలంగాణకు 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఆగస్టు చివరినాటికి 8.3 లక్షల టన్నులు రావాల్సి ఉంది. కానీ ఇప్పటివరకు కేవలం 5.72 లక్షల టన్నులే సరఫరా కావడం కేంద్ర వైఫల్యాన్ని స్పష్టంగా చూపుతోందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు వస్పుల శ్రీశైలం, తాళ్ళ రవీందర్, మండల అధ్యక్షుడు జగన్, బ్లాక్ కార్యదర్శి కృష్ణ, మాజీ ఎంపీపీ దావ దనంజయ్య, మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, యువజన కాంగ్రెస్ నాయకులు వస్పుల శ్రీకాంత్, ఎంగాలి ప్రసాద్, దుడ్డు కృష్ణ, పరీద్, కాలే మల్లయ్య, అలీం శ్రీను నాయక్, మీడియా కన్వీనర్ కొప్పు విజేందర్ తదితరులు పాల్గొన్నారు.


# యువ నాయకుడి చొరవతో వెలుగులు నింపిన వీధులు

**తలకొండపల్లి, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



తలకొండపల్లి మండల కేంద్రంలోని 1వ వార్డు మరియు పలు కాలనీల్లో వీధి దీపాల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకొని యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ చొరవ చూపించాడు. వర్షాకాలం నేపథ్యంలో చీకట్లో పాములు, తేలు, దోమలు వంటి ప్రమాదకర జీవులు సంచరించే పరిస్థితి ఏర్పడిందని, ప్రజలు భయాలోనందనకు గురవుతున్నారని గుర్తించిన సురేష్, గ్రామపంచాయతీ సెక్రటరీతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాడు. సామాజిక మాధ్యమాల ద్వారా సమస్యను అధికారులకు తెలియజేసి, వీలైనంత త్వరగా దీపాల ఏర్పాటుకు కృషి చేశాడు. సానుకూలంగా స్పందించిన పంచాయతీ సెక్రటరీ, కావలసిన వీధి లైట్లు కొనుగోలు చేసి సిబ్బందిని సిద్ధం చేశాడు. వర్షాల కారణంగా స్తంభాలపై ఎక్కి లైట్లు అమర్చడం ఆలస్యం అయినా, ఎలక్ట్రిషన్ వాసుతో మాట్లాడి పండుగల దృష్ట్యా ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకొని తక్షణమే లైట్లు అమర్చేలా చర్యలు తీసుకున్నాడు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో స్పందించి కాలనీల్లో వెలుగులు నింపిన గ్రామపంచాయతీ సిబ్బందికి, ఎలక్ట్రిషన్ వాసుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశాడు. మౌలిక వసతుల కల్పనకు తన వంతుగా కృషి చేస్తున్న యువ నాయకుడిగా మండల ప్రజలు సురేష్‌ను అభినందించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో రాష్ట్రంలో వనపర్తి నంబర్ వన్-ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి,ఆగస్టు 29:(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో రాష్ట్రంలోని 31 జిల్లాల్లో వనపర్తి జిల్లానే అగ్రస్థానంలో ఉందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం పెబ్బేరు ఎంపీడీవో కార్యాలయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా పెబ్బేరు -శ్రీరంగాపూర్ ఉమ్మడి మండలాల లబ్ధిదారులకు 57 మందికి రూ.57,06,612 విలువైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, అలాగే 38 మందికి రూ.9,81,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఎంపీ మల్లరవి, రాష్ట్ర మంత్రుల సహకారంతో వనపర్తి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తోందన్నారు. పెబ్బేరు -శ్రీరంగాపూర్ మండలాలకు 800 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు సీఎం రేవంత్ రెడ్డి దూరదృష్టి ఫలితమని, నియోజకవర్గానికి మొత్తం 3,500 ఇండ్లను తెప్పించేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రతి లబ్ధిదారు ఇళ్లు నిర్మించుకుంటే తన ఖర్చుతో పట్టుబట్టలు అందించి గృహప్రవేశం చేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో రంగాపూర్ నుంచి అయ్యవారిపల్లి వరకు డబుల్ రోడ్డుకు ఆమోదం లభించిందని, గత ప్రభుత్వం చేయలేని పనిని కాంగ్రెస్ సాధించిందని పేర్కొన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రం చేయని విధంగా 26 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. రానున్న 15 ఏళ్లు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# తుల్జాభవాని దేవాలయ అభివృద్ధికి రూ.2 లక్షల విరాళం



**ఆమనగల్, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాంనుంతల గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్న తండాలో నిర్మాణంలో ఉన్న తుల్జాభవాని మాత దేవాలయ అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్- సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రూ.2,00,000 విరాళం ప్రకటించారు. ఈరోజు ఆలయాన్ని సందర్శించిన అనంతరం, గ్రామస్తుల కోరిక మేరకు అభివృద్ధి పనులకు తన వంతు సహకారంగా మొదట విడతగా రూ.60,000 చెక్కును ఆలయ కమిటీకి అందజేశారు. "దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబం. వాటి సంరక్షణ మన బాధ్యత" అని ఆయన పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు మాట్లాడుతూ, హామీకంటే ఎక్కువ సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. "అమ్మవారి ఆశీస్సులతో ఆయన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సరిత పంతు నాయక్, మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, జింత నాయక్, పీక్ల నాయక్, పరమేష్, బన్సిలాల్, శాంతిలాల్, నర్రా యాదయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యల పరిష్కారానికై సెప్టెంబర్ 1న బీజేపీ కలెక్టరేట్ ముట్టడి

**జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ**

**వనపర్తి,ఆగస్టు 29(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జిల్లా నూతన పదాధికారుల సమావేశం శనివారం బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు, 421 హామీలలో ఒక్కటీ అమలు కాలేదని, రెండు సంవత్సరాల పాలనలో ప్రజలను తీవ్రంగా నిరాశపరిచిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారంలో విఫలమైందని ఆరోపించిన ఆయన, "హైకోర్టు మొట్టికాయలతోనైనా సెప్టెంబర్ 30లోపు స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రావాల్సిందే. ఎప్పుడు వచ్చినా బీజేపీ సిద్ధంగానే ఉంది. వార్డు సభ్యుల నుండి జిల్లా పరిషత్ వరకు బలమైన అభ్యర్థుల జాబితా ఇప్పటికే



సిద్ధమైంది. టీఆర్ఎస్ పదేళ్లు, కాంగ్రెస్ రెండేళ్ల పాలనతో విసిగిపోయిన తెలంగాణ ప్రజలు ప్రత్యామ్నాయంగా బీజేపీని నమ్ముతున్నారు" అని నారాయణ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మండలాల నుండి మున్సిపాలిటీ కేంద్రాల వరకు స్థానిక సమస్యలపై ధర్నాలు, ర్యాలీలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో, సెప్టెంబర్ 1న పెద్దఎత్తున జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టనున్నట్టు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకులు హాజరుకానున్నారని తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిలరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గొని హేమారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి బండారు కుమారస్వామి, ఉపాధ్యక్షులు బాశెట్టి శీను, కొత్తకాపు శివారెడ్డి, రాఘవేందర్ గౌడ్, మురార్జీ నాయక్, గొర్ల బాబురావు, పద్మావతి, కార్యదర్శులు కొన్నూరు రామ్‌రెడ్డి, జంగం సురేందర్, కాటమొని కృష్ణగౌడ్, తిరుపతయ్య, మనీవర్ధన్, సాగర్, సరోజ, మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, ఐటీ కన్వీనర్ అంజి యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ ఆనంద్ సాగర్, మండల అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, వెంకటేష్, బుచ్చిబాబు గౌడ్, చెన్నయ్య, తిరుపతిరెడ్డి, నాగరాజు, క్రాంతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్ చంద్ 120వ జయంతి వేడుకలు


**దేవరకొండ ,ఆగస్టు 29(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్, నెహ్రూ యువకేంద్రం నల్లగొండ ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్ చంద్ 120వ జయంతి వేడుకలు నిర్వహించారు. దేవరకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురనుండి ర్యాలీని ,ఏ ఎస్ పి మౌనిక ఐపియస్, అధ్యక్షుడు ఎన్ వి టి, సిఐ వెంకట్ రెడ్డి, ముత్యాల సర్వయ్య, శ్రీశైలం యాదవ్ సభ్యులతో కలిసి క్రీడాజ్యోతిని వెలిగించి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం బాయ్స్ హై స్కూల్ నుండి దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం మేజర్ ధ్యాన్ చంద్ విగ్రహం వద్దకు ర్యాలీగా వస్తు విద్యార్థులు క్రీడాకారుల ఐక్యత వర్ధిల్లాలని దేవరకొండ నియోజకవర్గానికి స్టేడియాలు కావాలని దద్దరిల్లే విధంగా నినాదాలు ఇచ్చారు.అనంతరం అధ్యక్షుడు ఎన్ వి టి, సభ్యులతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఏం ఎస్ పి మౌనిక మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ ఈరోజు ఇంత పెద్ద ఎత్తున క్రీడాకారులు ర్యాలీ నిర్వహించడం గర్వించదగ్గ విషయమని, యువత చదువులో ముందుండాలని ఇప్పుడు మనం ఏది పోగొట్టుకున్న తర్వాత సాధించలేమని మత్తు పదార్థాలకు అలవాటు పడరాదని ఇన్ స్టా గ్రామ్





యూట్యూబ్లో జాగ్రత్తగా ఉండాలని ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానికోసం కష్టపడాలని, తల్లిదండ్రులకు ఇబ్బంది అయ్యే విధంగా నడవరాదని అన్నారు. అధ్యక్షుడు ఎన్ వి టి మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్క స్కూలు యజమాన్యానికి సిబ్బందికి విద్యార్థులకు వివిధ విద్యార్థి సంఘాల నాయకులకు పత్రిక విలేకరులకు, పిఈటిలకి, క్రీడాకారులకు కళాకారులకు ప్రతి ఒక్కరికి దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేసినారు. దేవరకొండ లో ఇప్పటికైనా స్టేడియాలు నిర్మాణం చేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, రాపోలు నిరంజన్, బత్తుల అమర్, తాళ్ల సురేష్ ,సన్నీ, ముత్యాల రవి, డాన్స్ మాస్టర్ ఏడుకొండలు, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గానుగుల ఆంజనేయులు, కరాటే మాస్టర్స్ చైతన్య, గోపి కాజా, ఫోటోగ్రాఫర్ నరేష్, చిత్రం వినోద్ విద్యార్థి సంఘం నాయకులు వేముల రాజు, వల్లమల్ల ఆంజనేయులు, వంగూరు వెంకటేశ్వర్లు బోడిగ వెంకటేష్ చింతపల్లి సతీష్ గౌడ్ ,నక్క సుజిత్ గణేష్,శివ,గంగరాజు, రాజేశ్, సౌబన్, జిమ్ మాస్టర్స్ వంశీ సాబేర్, ప్రేమిక మౌనిక నిత్య రాకేష్ జమీర్ మధు లక్ష్మణ్ క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కవ్వంపల్లి సోదరుని దశదిన కర్మకు ప్రముఖుల హాజరు



**మానకొండూర్, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రెండో సోదరుడు రాజేశం దశదిన కర్మకు రాజకీయ, పరిపాలనా, పోలీసు వర్గాల ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అలుగునూరులోని శ్రీలక్ష్మి నరసింహ గార్డెన్లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, చింతకుంట విజయరమణారావు, వేముల వీరేశం, నాగరాజు, మాజీ ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, మోత్కుపల్లి నరసింహులు, మాజీ ఎమ్మెల్సీ ధర్పల్లి రాజేశ్వరరావు తదితరులు రాజేశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధికార వర్గాల నుంచి కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, సిరిసిల్ల కలెక్టర్ సంజీవ్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ భగవతి గీతే, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ తానాజీ, ఏసీపీలు వెంకట రమణ, విజయ్ కుమార్, సదానందం, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇతర హాజరైనవారిలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ చైర్మన్లు సిరిసిల్ల రాజయ్య, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జీవీ రామకృష్ణారావు, విద్యాసంస్థల అధిపతి ఊట్కూరి నరేందర్ రెడ్డి, గాయకుడు నల్గొండ గద్దర్, అంబటి జోజిరెడ్డి, అక్కపాక తిరుపతి, బత్తిని శ్రీనివాస గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, బండారి రమేష్, నందగిరి రవీంద్ర చారి, గోపగోని బసవయ్య గౌడ్, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పులికృష్ణ, ఓదెల యాదవ్, చైతన్య మహేందర్ రెడ్డి, కోరం రాజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అనంతగిరి, మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, ఎస్ కొండల్ రావు, కుంట రాజేందర్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, తమ్మనవేని రమేష్ యాదవ్, బండి మల్లేశం, ఊట్కూరి వెంకటరమణ రెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్, పి. రాజశేఖర్ రెడ్డి, ధ్యావ శ్రీనివాసరెడ్డి, తిరుమల్ రెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, వాల అంజుత్ రావు, కోంద్ర సురేష్ తదితరులు ఉన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



**వనపర్తి,ఆగస్టు 29 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):** హైదరాబాద్లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని ఈ రోజు వారి నివాసంలో ఏఐపీసీ హెల్త్‌కేర్ ప్రొఫెషనల్స్ నేషనల్ హెడ్, వనపర్తి యువ నాయకుడు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య రంగం, వనపర్తి అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాల మెరుగుదలపై చర్చ జరిగింది. యువత పాత్ర, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై కూడా ఇద్దరూ అభిప్రాయాలు పంచుకున్నారు.

## ఏకలవ్య పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం





**వెల్దండ, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామంలోని ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసిన గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కోడం భాస్కర్ మాట్లాడుతూ, "మాతృభాష ఏదైనా తల్లితో సమానం. తల్లిని గౌరవించినట్లే భాషను గౌరవించాలి. అది తెలుగు కావచ్చు, హిందీ కావచ్చు, ఆంగ్లం కావచ్చుఎవరి భాష వారికి గొప్పదే" అని పేర్కొన్నారు. విద్యార్థులు 'అ' అక్షర ఆకృతిలో కూర్చుని, తెలుగు భాష పట్ల గౌరవాన్ని చాటారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రీనా పాంచల్, ఉపాధ్యాయులు అనిల్, అవనీష్, వేద్ పాల్, దీపక్, చంద్రబాబు, ఇలియాస్, కీర్తి, అనీషా, గీతు, కవిత, అరుణ, అఖిల పాల్గొన్నారు. అదే వేదికపై జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని జరిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. "ధ్యాన్ చంద్ అడుగుజాడల్లో నడవాలని ప్రతి విద్యార్థి లక్ష్యంగా పెట్టుకోవాలి" అని ప్రిన్సిపాల్ భాస్కర్ సూచించారు.

## ఎరువుల గోడౌన్‌లపై ఆకస్మిక తనిఖీ



**ఎలిగేడు, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, రాఘవేంద్ర ఫర్టిలైజర్స్‌లో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలను కరీంనగర్ ప్రాంతీయ నిఘా అమలు విభాగం ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వరుణ్ ప్రసాద్, ఏఈ శ్రీకాంత్ నేతృత్వంలో చేపట్టారు. తనిఖీల సందర్భంగా లైసెన్సులు, గోడౌన్‌లు, ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్ వివరాలను ఈపాస్ మెషిన్ ద్వారా పరిశీలించారు. ఎటువంటి తేడాలు లేవని అధికారులు స్పష్టం చేశారు. యూరియా నిల్వలు ఉన్నట్లయితే తక్షణమే రైతులకు విక్రయించాలని, నిల్వ చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఉమాపతి, ఏఈఓ సురేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా, పోలింగ్ బూత్‌లపై అభ్యంతరాలకు 30వ తేదీ వరకు అవకాశం



**కరీంనగర్, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయితీల ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల వివరాల్లో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30వ తేదీ వరకు స్వీకరిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం జిల్లా స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2025 జూలై 1న విడుదలైన అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితా ఆధారంగా గ్రామ పంచాయితీ, వార్డుల వారీగా ఓటర్ల జాబితా సిద్ధం చేసినట్లు తెలిపారు. జాబితాలో లోపాలు, పోలింగ్ బూత్‌ల దూరం వంటి అంశాలపై అభ్యంతరాలు ఉంటే 30వ తేదీ వరకు ఎంపీడీఓల సమావేశాల్లో తెలియజేయవచ్చని సూచించారు. అభ్యంతరాల పరిశీలన అనంతరం 31న జిల్లా పంచాయితీ అధికారులు తగిన నిర్ణయం తీసుకుంటారని, తుది ఫోటో ఓటర్ల జాబితా సెప్టెంబర్ 2న విడుదల చేయనున్నట్లు తెలిపారు. కొన్ని తాండాల్లో పోలింగ్ బూత్‌లు 5 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో, కొత్తూరు వంటి ప్రాంతాల్లో పరిశ్రమలలో పనిచేస్తున్న వారికి దగ్గరలోనే బూత్‌లు ఏర్పాటు చేయాలని ప్రతినిధులు కోరారు. ఈ సమావేశంలో డీపీఓ సురేష్ మోహన్, జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సత్తు వెంకట రమణారెడ్డి, నిట్టు జగదీశ్వర్, బీజేపీ అధ్యక్షుడు రాంభూపాల్ గౌడ్, ఎన్. మల్లారెడ్డి, బోసుపల్లి ప్రతాప్, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, బి. సామ్యేల్, సీపీఐ నాయకులు పాలమాకుల జంగయ్య, పానుగంటి పర్వతాలు, టీడీపీ నాయకులు జె. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## లంబోదరుని పూజ, నిమగ్న కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సుధీర్ భార్గవ్ రెడ్డి



**సత్తెనపల్లి. ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సత్తెనపల్లి రూరల్ మండలం గుడిపూడి గ్రామం, ముప్పాళ్ళ మండలం దమ్మాలపాడు గ్రామంలో ఏర్పాటుచేసిన పలు వినాయకుని మండపాలలో పూజా నిమగ్న కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, గ్రామ, వార్డు పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణం పనులు వేగవంతం చేయాలి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ ,ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** నల్గొండలో నిర్మాణంలో ఉన్న కొత్త కలెక్టర్ కార్యాలయ భవన పనులను శుక్రవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆకస్మికంగా పరిశీలించి,పనులు త్వరగా అయ్యేలా ఆర్ అండ్ బి అధికారులు,కాంట్రాక్టర్‌లకు వచ్చే సంవత్సరం జూన్ రెండు నాటికి పూర్తి చేయాలని పాత కలెక్టరేట్ కార్యాలయాన్ని పూర్తిగా ఆధునికరించాలని ఆదేశాలు దారి చేశారు. అలాగే,బ్రహ్మంగారి గుట్ట,లతీఫ్ సాబ్ దర్గా గుట్ట ఘాట్ రోడ్ల నిర్మాణ పనులపై సమీక్ష జరిపి,వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.నల్గొండ జిల్లా ప్రజలకు మరింత సౌకర్యం,సమర్థవంతమైన పాలన అందించడమే మా లక్ష్యం అని తెలిపారు.

## వీడిన మర్డర్ మిస్టరీ



**నల్లగొండ ,ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** నిన్న నల్గొండలో సంచలన సృష్టించిన మర్డర్ కేసులో సంచలన ట్విస్ట్, మర్డర్ కేసున 24 గంటల్లోనే చేదించిన వన్ టౌన్ సిఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి బృందం. ఎన్నో అనుమానాలకు గురిచేసిన మర్డర్ మిస్టరీలోని ట్విస్ట్ ఏమిటంటే కర్ణాటక రాష్ట్రానికి చెందిన షేక్ సిరాజ్ లారీ క్లీనర్ గా పనిచేసేవాడు లారీ డ్రైవర్ తో గొడవ పడగా లారీ డ్రైవర్ నల్లగొండలో దింపి వెళ్లిపోయిన గత నెల నుంచి ఎటు వెళ్లకుండా నల్లగొండళలోనే ఐదు రూపాయల భోజనం తింటూ అదే ప్లేస్ లో పడుకొని జీవనం కొనసాగించేవాడు అతడు నిద్రిస్తున్న స్థలంలో చింతకింది రమేష్ (మృతుడు) పడుకోవడం చూసి కోపోద్రిక్తుడైన సిరాజ్ గొడవకు దిగి చేత్తో కొట్టి గొంతు పట్టుకొని చంపుతానని రమేష్ ని బెదిరించాడు ఇద్దరు మధ్య వాగ్వాదం జరిగి అక్కడ నుంచి వెళ్లిపోయిన సైరాజ్ గంట తర్వాత నిద్రిస్తున్న రమేష్ పై బండరాళ్లతో కొట్టడంతో మృతుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు డి ఎస్పి శివరామిరెడ్డి తెలిపారు 24 గంటల్లోనే మర్డర్ మిస్టరీని ఛేదించిన వన్ టౌన్ సిఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డిని మరియు వారి బృందాన్ని అభినందించారు.

## మహేశ్వరం తహసిల్దార్‌కు బీజేపీ నాయకుల సన్మానం



**మహేశ్వరం, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ అప్పల నాయుడును బీజేపీ మహేశ్వరం మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు యాదేశ్ మాట్లాడుతూ, "మండలంలో ఉన్న రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలి. భూ బారతిలో ఉన్న లోపాలను సరిచేయాలి" అని కోరారు. తహసిల్దార్ సానుకూలంగా స్పందిస్తూ, "ఏ సమస్యలు ఉన్నా మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తాను" అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి యాదయ్య గౌడ్, మండల నాయకులు నర్సింహా, కర్ణాకర్, శేఖర్, మల్లేష్, పాండు, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## దావాజిపల్లిలో సబ్ స్టేషన్, ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



**పానగల్, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పానగల్ మండల పరిధిలోని దావాజిపల్లి గ్రామంలో నూతన 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన చేశారు. గ్రామ విద్యుత్ అవసరాలను తీర్చేందుకు ఈ సబ్ స్టేషన్ ఉపయుక్తంగా ఉంటుందని అధికారులు తెలిపారు. అదే వేదికపై అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కూడా భూమి పూజ నిర్వహించారు. "పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులందరికీ మంజూరు చేస్తాం" అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ పబ్లిక్ స్కూల్ వసతి గృహాలకు శంకుస్థాపన



**వంగూరు, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వంగూరు మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో అదనపు వసతి గృహాల నిర్మాణానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శంకుస్థాపన చేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా డీఈవో రమేష్ కుమార్, మండల ఎమ్మార్వో మురళీమోహన్, ఎంఈఓ మురళీమోహన్ చారి, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ రాజేందర్, జిల్లా నాయకులు అల్వాల్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, అసెంబ్లీ అధ్యక్షుడు క్యామా మల్లయ్య, పట్టణ అధ్యక్షుడు గాఫూర్, నాయకులు నరేందర్ గౌడ్, హమీద్, జనార్దన్, సైదులు, వెంకట్ గౌడ్, జంగయ్య, శ్రీనివాస్, మలేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాజీరామారంలో తెగిన కొత్త కుంట గండిని వెంటనే పూడ్చాలని సిపిఎం డిమాండ్



**నల్లగొండ,ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నల్లగొండ మండలం కాజీరామారం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొత్త కుంట కట్ట తెగిపోవడంతో రైతుల పొలాలకు ఇసుకమేట చేరి తీవ్ర నష్టం జరిగింది. ఈ గండిని వెంటనే పూడ్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రోజు సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించగా, గ్రామంలో తెగిన కుంట కట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ –"ఇరిగేషన్ అధికారులు వెంటనే స్పందించి కట్టను పూడ్చాలి. రైతుల పంటలు, భూములు రక్షణ పొందేలా చర్యలు తీసుకోవాలి" అని కోరారు. అలాగే గ్రామ ప్రజలు వెల్లడించిన సమస్యలను ఆయన వివరించారు: అనేకమంది మహిళలు సంవత్సరాలుగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని భర్త చనిపోయినప్పటికీ పెన్షన్లు ఇవ్వడం లేదని వాపోయారని తెలిపారు. కోతుల బెడద వల్ల ఇళ్లలో వస్తువులు ధ్వంసం అవుతున్నాయి, పంటలు నాశనం అవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కోతులను పట్టించి అడవుల్లో వదిలివేయాలని డిమాండ్ చేశారు. రామారం గ్రామందగ్గరగా చెత్త డంపింగ్ యార్డ్ ఉండడం కారణంగా పొగలు, దుర్వాసనలు వ్యాపించి ప్రజలు ఊపిరి పీల్చలేని పరిస్థితి ఏర్పడిందని, అనేకమంది జబ్బులు పాలవుతున్నారని తెలిపారు. ఈగలు, దోమలు, కుక్కల వల్ల ఇబ్బందులు పెరిగాయని, చెత్త డంపింగ్ యార్డ్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు నల్లగొండ ఎమ్మెల్యే, రోడ్లు–భవనాల మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి గారు చెత్త డంపింగ్ యార్డ్ తొలగిస్తామని హామీ ఇచ్చినా, నేటికి రెండు సంవత్సరాలు గడిచినా చర్యలు తీసుకోలేదని సిపిఎం నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, కొండ అనురాధ, మండల కార్యదర్శి నలుపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు కొండ వెంకన్న, బొల్లు రవీందర్, కందె యాదగిరి, గ్రామ నాయకులు కుందారపు సైదులు, కొత్త సైదులు, మేడబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శంగా కాసాని ఈశ్వర్ జీవితం



**తిప్పర్తి, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
డివైఎఫ్ఐ మండల కార్యదర్శి కాసాని ఈశ్వర్ ఆశయాలను యువత అనుసరించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఈశ్వర్ 15వ వర్ధంతి సందర్భంగా తిప్పర్తి మండల కేంద్రంలోని స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ, "విద్యార్థి, యువజన సమస్యలపై పోరాడిన ఈశ్వర్‌ను 2010లో రాజకీయ గుండాలు అతి కిరాతకంగా హత్య చేశారు. ఆయనను భౌతికంగా దూరం చేసినా, ఆశయాలను మాత్రం దూరం చేయలేరు. ఈశ్వర్ జీవితం యువతకు మార్గదర్శకంగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం తిప్పర్తి మండల విద్యార్థులు, యువకులు ఈశ్వర్‌ను స్మరిస్తారని తెలిపారు. "డ్రగ్స్, గంజాయి, బెట్టింగ్ యాప్‌లకు వ్యతిరేకంగా యువత ముందుకు రావాలి. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించటం, మహిళలపై దాడులను అరికట్టటం ఈశ్వర్ ఆశయాల భాగం. వాటి సాధన కోసం డివైఎఫ్ఐ నిరంతరం పోరాడుతోంది" అని అన్నారు. కార్యక్రమంలో ఈశ్వర్ తల్లిదండ్రులు కాసాని సత్తయ్య, మంగమ్మ, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లెంల శ్రీకార్, సిఐటియు మండల కన్వీనర్ భీమగాని గణేష్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి పోకల శశిధర్, సంకోజు శరత్, కంచర్ల జానయ్య, నూన్న రాజేష్, తండు తేజ, లింగయ్య, వెంకన్న, దామోదర్, నరేష్, చంటి తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్ర భారతి పాఠశాలలో ఘనంగా గిడుగు జయంతి



**మిర్యాలగూడ, ఆగస్టు 29 (న్యూస్ 9):**
నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలోని చిల్లాపురం రోడ్డులో ఉన్న రవీంద్ర భారతి ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రమాదేవి, బీసీ జేఏసీ కో–కన్వీనర్ చేగొండి మురళి యాదవ్ మాట్లాడుతూ, "తెలుగు భాష అభివృద్ధికి గిడుగు చేసిన కృషి అపూర్వం. మాతృభాషలో విద్య బోధన అవసరమని ఆయన నాటి నుంచే సూచించారు. ఆయన జన్మదినాన్ని 'తెలుగు భాషా దినోత్సవం'గా జరుపుకోవడం గర్వకారణం" అని పేర్కొన్నారు. అనంతరం గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుల మధుసూదన్ రెడ్డి, బీసీ సంఘం నాయకులు కె.పి. రాజు, ఉపాధ్యాయ బృందం రవి, కోటేశ్వరరావు, ఆసిఫ్, వెంకట్ రెడ్డి, స్వరాజ్యం, విజయలక్ష్మి, లలిత, అనిత, జ్యోతి, సరిత, సుమతి, దీపికతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం: సబితా



**మహేశ్వరం, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహేశ్వరం మండలంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు స్థాయిలలో ఒక్క అభ్యర్థిని నిలబెట్టి, సమిష్టిగా పని చేసి గెలిపించుకోవాలి. నాన్–లోకల్ ఓట్లను గుర్తించి ఎంపీడీవోకు నివేదిక ఇవ్వాలి. వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించాం" అని తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంగోత్ రాజు నాయక్ మాట్లాడుతూ, "మహేశ్వరం మండలంలోని ప్రతి అభ్యర్థిని గెలిపించి, సబితా ఇంద్రారెడ్డికి బహుమతిగా అందిస్తాం" అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు సెప్టెంబర్ 1, 2న



**ఎలిగేడు, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి నరేందర్ చారి తెలిపారు. అండర్–14, అండర్ –17 విభాగాల్లో కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడలలో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులు జోనల్ స్థాయి పోటీలకు అర్హత పొందుతారని తెలిపారు. ఈ పోటీలు సెప్టెంబర్ 1, 2 తేదీల్లో ఉదయం 10 గంటలకు సుల్తానాపూర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ప్రారంభమవుతాయని వెల్లడించారు. వివరాలకు ఎలిగేడు, ధూళికట్ట, సుల్తానాపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను లేదా కే. ప్రణయ్, ఎల్. శ్రీనివాస్, వి. శ్రీకాంత్ పీడీలను సంప్రదించాలని సూచించారు.

# వాడపల్లిలో వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం



**దామరచర్ల, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వాడపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దివ్య క్షేత్రంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి దంపతులు, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, కోటిరెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తనయులు బత్తుల సాయి ప్రసన్న –వెన్నెల దంపతులు పాల్గొన్నారు. స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా సాగింది. వేలాది మంది భక్తులు మహోత్సవాన్ని వీక్షించి స్వామి ఆశీస్సులు పొందారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

# జాతీయ ఐక్యతకు విద్యే మార్గం: కిషన్ రెడ్డి



**బాలాపూర్, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా బడంగ్‌పేట్ మున్సిపాలిటీలోని నాదర్గుల్ విద్యాభారతి విజ్ఞాన కేంద్రం సరస్వతి విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్మించిన బాలుర వసతి గృహ ప్రారంభోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వసతి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విలువలతో కూడిన విద్యను అందిస్తూ జాతి వికాసంలో సరస్వతి శిశు మందిరాలు ముందుంటున్నాయి. మిగతా పాఠశాలలకంటే భిన్నంగా ప్రత్యేక శిబిరాలు, ప్రత్యేక పాఠ్యాంశాలతో విద్యాబోధన సాగుతోంది. విద్యార్థులు భవిష్యత్తులో ఏ స్థాయిలో ఉన్నా, జాతీయ ఐక్యత, జాగృతి ప్రధాన లక్ష్యాలుగా తమ నడవడిక కొనసాగించాలి" అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన వసతి సదుపాయాలు అందించేందుకు ఈ వసతి గృహం ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు మరింత శ్రద్ధతో విద్యాభ్యాసం చేయగలుగుతారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు, రాష్ట్ర ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, విద్యాపీఠం తెలంగాణ–కర్ణాటక ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగం సుధాకర్ రెడ్డి, నాదర్గుల్ అధ్యక్షుడు రమేష్ గుప్తా, చీఫ్ అడ్వైజర్ సుందర్ రెడ్డి, కార్యదర్శి విష్ణువర్ధన్ రాజు, జాయింట్ సెక్రటరీ కృష్ణారెడ్డి, బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు, మున్సిపల్ కార్పొరేషన్ ప్రతినిధులు, సంగ్ పరివార్ నేతలు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



**చిరుగుమామిడి, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ముల్కనూరు టీజీ మోడల్ స్కూల్లో మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, పరుగు పందెం, లాంగ్ జంప్ తదితర క్రీడాపోటీలు నిర్వహించగా, బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హర్జిత్ కౌర్ మాట్లాడుతూ, "క్రీడల ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటమే కాక, క్రమశిక్షణ, సహనం, జట్టు భావన వంటి విలువలను నేర్చుకోవచ్చు" అని సూచించారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రాములు మాట్లాడుతూ, "చదువుతో పాటు క్రీడలలోనూ విద్యార్థులు సమాన ఉత్సాహం కనబరచాలి" అని పిలుపునిచ్చారు. ఫిజికల్ డైరెక్టర్ రమ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరా కోసం ధర్నా, ఎమ్మార్వోకు మెమోరాండం



**దామరచర్ల, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో యూరియా సరఫరా కోసం రైతులు ధర్నా నిర్వహించారు. యుద్ధ ప్రాతిపదికన యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వోకు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, సీపీఐ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్, రైతు సంఘం జిల్లా సమితి సభ్యురాలు డి. శాంత, సీపీఐ సీనియర్ నాయకులు లక్ష్మీ నరసింహ రెడ్డి, లక్ష్మి రవి, పోలేపల్లి రాజేష్, వెంకట్ రెడ్డి, శారద, శీను నాయక్, శంకర్, రమణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. రైతులు మాట్లాడుతూ, యూరియా కొరతతో పంటలు దెబ్బతింటున్నాయని, ప్రభుత్వం తక్షణమే సరఫరా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బీజేపీ నేత శ్రీరాములు ఇంటికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**బాలాపూర్, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహేశ్వరం నియోజకవర్గ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, బాలాపూర్ మండలంలోని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు నివాసానికి శుక్రవారం విచ్చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు ఘన స్వాగతం పలికారు. పార్టీ వ్యూహాలు, స్థానిక సంస్థల ఎన్నికల ప్రణాళికలపై నేతల మధ్య చర్చలు జరిగినట్లు సమాచారం. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

## నిజాంపేట్‌లో అక్రమ షేటర్ల ఆగడాలు.. అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు





**నిజాంపేట్, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నిజాంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని సింహపురి కాలనీలో అనుమతులు లేకుండా అక్రమ షేటర్ల నిర్మాణం యథేచ్ఛగా కొనసాగుతోంది. అడిగే వారే లేని పరిస్థితిలో "మమ్మల్ని ఆపేది ఎవరు?" అన్న ధోరణితో నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా, పట్టించుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించకపోవడం వల్ల అక్రమార్కుల ఆగడాలు మితిమీరుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. "నిర్మాణానికి ముందుగా అనుమతులు తప్పనిసరి" అనే నిబంధనలను తుంగలో తొక్కుతూ, మున్సిపాలిటీ ఆదాయానికి గండిపెడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా, నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం తప్ప, నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని విమర్శలు ఉన్నాయి. "కట్టండి మేము తర్వాత అనుమతులు ఇస్తాం" అనే ధోరణి అధికారుల్లో కనిపిస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి, అక్రమ షేటర్లను కూల్చివేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## యూరియా పంపిణీపై అధికారుల తనిఖీ



**మాడుగుల, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మాడుగుల మండలంలోని పిఎసిఎస్ మరియు ఆగ్రో రైతు సేవా కేంద్రాల్లో తహసిల్దార్ వినయ్ సాగర్, మండల వ్యవసాయ అధికారి డి. అరుణకుమారి శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు అందిస్తున్న యూరియా పంపిణీ విధానాన్ని పరిశీలించారు. రైతులు అవసరానికి అనుగుణంగా మాత్రమే యూరియా తీసుకోవాలని, అధికంగా కొనుగోలు చేసి ఇంట్లో నిల్వ చేయవద్దని సూచించారు. మండలంలో పత్తి సాగు విస్తృతంగా ఉండటంతో, యూరియా అవసరం అధికంగా ఉంటుందని పేర్కొన్నారు. తహసిల్దార్ వినయ్ సాగర్, జిల్లా వ్యవసాయ అధికారి ఉషాతో మాట్లాడి, మండలానికి సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు రాజేష్ నాయక్, భార్గవి, గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి సుంకిరెడ్డి చేయూత



**మాడుగుల, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మాడుగుల మండలంలోని కలకొండ గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్ – సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటించారు. గ్రామానికి చెందిన తాండ్ర చెన్నయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఆయన, ఆర్థిక ఇబ్బందులతో ఇల్లు లేక, అనారోగ్యంతో బాధపడుతున్న భార్య, పిల్లల పరిస్థితిని తెలుసుకున్నారు. నిర్మాణం మధ్యలో ఆగిపోయిన ఇంటిని పూర్తి చేయడానికి తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. "వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాను" అని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, "తాండ్ర చెన్నయ్యకు అండగా నిలిచిన సుంకిరెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. ఆయన సహాయంతో కుటుంబం కొత్త ఆశలు పొందుతోంది" అని పేర్కొన్నారు. అదే సందర్భంగా ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన సుంకిరెడ్డి, విద్యార్థుల విజ్ఞప్తులపై స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండల్, తాండ్ర విష్ణు, నాగిల్ల మాసయ్య, జిల్లెల శ్రీశైలం, మేకల ఈశ్వర్, ఉడుతల యాదయ్య, అందేకార్ ఈశ్వర్, ఎండి అమీన్, జమీర్, రెడ్డమోని రాములు, పెండెం వెంకటయ్య, పులి శ్రీశైలం, అండేకార్ నాగేష్, పసునూరి అమృతమ్మ, ఈశ్వరి బాయి, చింతపల్లి జంగయ్య, పల్లె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లులో రోడ్డు ప్రమాదం

### -యువకుడి మృతి



**ఆమనగల్లు, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆమనగల్లు పట్టణంలో గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మంగళపల్లి గ్రామానికి చెందిన యువకుడు దర్వుల శేఖర్ (20) అక్కడికక్కడే మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, శేఖర్ ఆమనగల్లు పట్టణంలోని ఓ చికెన్ సెంటర్‌లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో తన గ్రామానికి బైక్ (TS 07 HH8397)పై వెళ్తుండగా, ఆమనగల్లు చౌరస్తా వద్ద రోడ్డు దాటే క్రమంలో AP05 CH 9999 నెంబర్ గల ఇన్నోవా వాహనం అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో శేఖర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. శేఖర్ తండ్రి దర్వుల చెన్నయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. యువకుడి మృతితో మంగళపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామస్థులు శేఖర్ మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## మానవత్వానికి నిలువెత్తు గోడ

### నాగర్‌కర్నూలులో 'కైండ్నెస్ వాల్'

**నాగర్‌కర్నూలు టౌన్, ఆగస్టు 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సమాజంలో మానవత్వాన్ని మళ్లీ మేల్కొలిపే పనిలో నాగర్‌కర్నూలు పోలీసులు ముందడుగు వేశారు. అవసరమైనవారికి ఉచితంగా ఉపయోగపడే వస్తువులు అందించేందుకు 'కైండ్నెస్ వాల్ నాగర్‌కర్నూల్ పోలీస్' పేరుతో హెల్పింగ్ రాక్‌ను జిల్లా కేంద్రంలోని తెలంగాణ స్టేట్ పోలీస్ వెల్ఫేర్ సొసైటీ పెట్రోల్ బంక్ ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ కార్యక్రమం పోలీసుల సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ గోడపై సామాజిక సేవా దృక్పథం కలిగిన పౌరులు బట్టలు, పుస్తకాలు, గృహోపకరణాలు వంటి అవసరమైన వస్తువులు ఉంచవచ్చు. వాటిని నిజంగా అవసరం ఉన్నవారు స్వేచ్ఛగా తీసుకెళ్లుకోవచ్చు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "సహాయం చేయాలంటే పెద్ద పెద్ద పనులు అవసరం లేదు. మన వద్ద లేనిది అడగడం చిన్నదేమీ కాదు. మనకు అదనంగా ఉన్నదాన్ని






పంచుకోవడం కూడా గొప్ప సేవే. 'కైండ్నెస్ వాల్' ఆ దిశగా ఒక వేదిక" అని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు కేవలం సహాయం మాత్రమే కాదు సమాజంలో పరస్పర అనుబంధాన్ని పెంపొందిస్తాయి. అవసరమైనవారికి ఆపన్న హస్తం అందించే ఈ గోడ, మానవత్వాన్ని కాపాడే చిహ్నంగా నిలుస్తుంది.

## బత్తాయి రైతుల సమస్యలపై నల్గొండలో రైతు కమిషన్ పర్యటన

**నల్గొండ, ఆగస్టు 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బత్తాయి సాగు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు రైతు కమిషన్ బృందం గురువారం ఉమ్మడి నల్గొండ జిల్లాలో పర్యటించింది. ముందుగా కొండమల్లెపల్లిలోని ఉద్యాన పరిశోధనా కేంద్రాన్ని సందర్శించిన కమిషన్, హార్టికల్చర్ శాఖ అందిస్తున్న సేవలపై సమీక్ష నిర్వహించింది. బత్తాయి మొక్కల పంపిణీలో నిధుల కొరత, నర్సరీలలో నాణ్యమైన మొక్కల లభ్యత లేకపోవడం, పక్కరాష్ట్రాల నుండి తెచ్చిన మొక్కలు నాలుగేళ్ల తర్వాత ఫలించకపోవడం వంటి అంశాలను హార్టికల్చర్ శాస్త్రవేత్తలు కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం నిడమానూరు మండలంలోని గుంటిపల్లె, ఎర్రబెల్లి గ్రామాల్లో బత్తాయి తోటలను పరిశీలించిన కమిషన్, రైతుల నుంచి పంట నష్టాలపై వివరాలు తెలుసుకుంది. "తెగుళ్లు, దళారీ వ్యవస్థ, మార్కెట్లో



గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల లాభాలు కాదుకదా, పెట్టుబడి కూడా రావడం లేదు" అని రైతులు గోడు వెళ్లబోసుకున్నారు. నకిలీ మొక్కల పంపిణీ లేకపోవడం వల్ల నష్టపోతున్నామని కూడా తెలిపారు. సాయంత్రం నల్గొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో కమిషన్ బృందం మార్కెటింగ్ శాఖ, హార్టికల్చర్ అధికారులు, బత్తాయి రైతులతో సమావేశమయ్యింది. "ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డులో కొనుగోళ్లు జరగకుండా, పక్కనే ప్రైవేట్ వ్యాపారులు మార్కెట్ నిర్వహించడం ఏమిటి?" అని కమిషన్ ప్రశ్నించింది. జన్యపరమైన సమస్యలు, మార్కెటింగ్ లోపాలు, దళారీ వ్యవస్థపై చర్చించి, తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ సమావేశంలో రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు కేవీఎన్ రెడ్డి, భవానీ రెడ్డి, సునీల్, చెవిటి వెంకన్న యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జుకూరి రమేష్, వైస్ చైర్మన్ జూలకంటి వెంకట్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కమిషన్ మెంబర్ సెక్రటరీ గోపాల్, ఏవో హరి వెంకట ప్రసాద్, హార్టికల్చర్ అధికారులు, బత్తాయి రైతులు పాల్గొన్నారు. రేపు నల్గొండ కలెక్టరేట్‌లో బత్తాయి రైతుల సమస్యలపై అధికారులతో సమీక్ష సమావేశం జరగనుంది.

# బిజినెస్

## 64 పైసలు తగ్గి ఆల్ టైమ్ కనిష్ట స్థాయికి రూపాయి విలువ



భారత రూపాయి విలువ శుక్రవారం (ఆగస్టు 29న) అమెరికన్ డాలర్‌తో పోల్చితే రూ.88కి చేరుకుని ఆల్ టైమ్ కనిష్ఠ స్థాయికి చేరుకుంది. అమెరికా భారతదేశంపై విధించిన భారీ సుంకాలు ఈ పతనానికి కారణమని నిపుణులు చెబుతున్నారు. ట్రేడింగ్ సమయంలో రూపాయి విలువ 64 పైసలు తగ్గి, ఒక డాలర్‌కు రూ.88.29 స్థాయికి చేరింది.ఇది ఇప్పటివరకు అత్యంత తక్కువ స్థాయి. అయితే, మధ్యాహ్నం 2:10 గంటల సమయానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డాలర్లను విక్రయించడం ద్వారా రూపాయికి కొంత మద్దతు లభించింది. దీంతో రూపాయి విలువ రూ.88.12 వద్ద ట్రేడైంది.

**గతంలో కూడా బలహీనం**

ఈ ఏడాది ఫిబ్రవరిలో రూపాయి ఒక డాలర్‌కు రూ.87.95 వద్ద ఆల్-టైమ్ కనిష్ఠ స్థాయిని తాకింది. 2025లో ఇప్పటివరకు రూపాయి విలువ 3% తగ్గింది. దీంతో ఆసియాలో అత్యంత బలహీనమైన కరెన్సీగా రూపాయి మారింది. శుక్రవారం నాడు చైనీస్ యువాన్‌తో రూపాయిని పోలిస్తే రికార్డు కనిష్ఠ స్థాయికి చేరింది. అమెరికా భారత వస్తువులపై విధించిన భారీ సుంకాలు భారత ఆర్థికవృద్ధి, విదేశీ వాణిజ్యాన్ని దెబ్బతీస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ వారం అమెరికా భారత వస్తువులపై అదనంగా 25% సుంకం విధించింది, దీంతో మొత్తం సుంకం 50%కి చేరింది.

**జీడీపీ వృద్ధి తగ్గే అవకాశం**

ఆర్థికవేత్తల అభిప్రాయం ప్రకారం, ఈ టారిఫ్‌లు ఒక సంవత్సరం కొనసాగితే భారత్ జీడీపీ వృద్ధి 0.6% నుంచి 0.8% వరకు తగ్గే అవకాశం ఉంది. భారత్ అమెరికాకు చేసే ఎగుమతులు మొత్తం జీడీపీలో 2.2%. టారిఫ్‌ల కారణంగా దుస్తులు, జ్యువెలరీ వంటి కార్మిక ఆధారిత రంగాలు ఎక్కువగా నష్టపోతాయి. దీనివల్ల ఉద్యోగాలు తగ్గిపోయి, ఆర్థిక నష్టాలు పెరగవచ్చు.

## వామ్మో.. బంగారం ధర ఇంత పెరిగిందా..? తులం ధర ఎంతంటే..



బంగారం ధరలు ఈరోజు రికార్డు స్థాయికి పెరిగాయి మరియు డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రికార్డు స్థాయిలో పడిపోయిన నేపథ్యంలో, %వీజఠ%లో బంగారం ధర ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి చేరుకుంది.స్టాకిస్టుల నిరంతర కొనుగోళ్లు, రూపాయి పతనం కారణంగా శుక్రవారం ఢిల్లీలో బంగారం ధరలు రూ.2,100 పెరిగి 10 గ్రాములకు రూ.1,03,670కి చేరాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ధృవీకరించింది. గురువారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.1,01,570 వద్ద ముగిసింది. ఇక హైదరాబాద్‌లో తులం ధర రూ.1,03,310 ఉండగా, ముంబైలో రూ.1,03,310 ఉంది.ఆగస్టు 8న 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం, 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం వరుసగా 10 గ్రాములకు రూ.1,03,420,రూ.1,03,000 లకు చేరుకుంది. ఆ తర్వాత వాటి ధరలు 10 గ్రాములకు రూ.800 పెరిగాయి. ఆగస్టు 7న బంగారం ధరలు 10 గ్రాములకు రూ.3,600 భారీగా పెరిగాయి. రూపాయి బలహీనత, విదేశీ మార్కెట్లో సానుకూల ధోరణి కారణంగా దేశీయ మార్కెట్లో బంగారం పెరుగుదల కనిపించింది. అది కొత్త రికార్డు స్థాయికి చేరుకుంది.శుక్రవారం రూపాయి మొదటిసారిగా 88 మార్కును దాటి US డాలర్‌తో పోలిస్తే 88.19 (తాత్కాలిక) వద్ద ఆల్-టైమ్ కనిష్ట స్థాయి వద్ద ముగిసింది. భారతదేశం -US మధ్య వాణిజ్య ఒప్పందంపై పెరుగుతున్న ఆందోళనల మధ్య రూపాయి 61 పైసలు పడిపోయింది. ఈ వారంలో బంగారం ధరలు రూ.3,300 లేదా 3.29 శాతం పెరిగాయి.ఇదిలా ఉంటే వెండి ధర స్వల్పంగా తగ్గింది. ప్రస్తుతం కిలో వెండి ధర 1,19,900 వద్ద కొనసాగుతోంది. అలాగే హైదరాబాద్, చెన్నై, కేరళ రాష్ట్రాల్లో కిలో వెండి ధర కాస్త ఎక్కువగా ఉంది. ఇక్కడ రూ.1,29,900 వద్ద ఉంది.


## టాటా కొత్త వింగర్ ప్లస్ ఆవిష్కరణ



**ముంబయి**

ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ టాటా మోటార్స్ 9 సీటర్లతో కూడిన కొత్త టాటా వింగర్ ప్లస్‌ను విడుదల చేసింది. దీని ఎక్స్‌షోరూం ధరను రూ.20.60 లక్షలుగా ప్రకటించింది. ఇది వ్యాన్ స్టాఫ్ ట్రాన్స్‌పోర్టేషన్, ట్రావెల్, టూరిజం సెగ్మెంట్‌కు కోసం రూపొందించినట్లు ఆ సంస్థ తెలిపింది. "వింగర్ ప్లస్ ప్యాసింజర్లకు ప్రీమియం అనుభవం, ఫ్లీట్ ఆపరేటర్లకు వాల్యూ ప్రొపోజిషన్ అందిస్తుంది. సెగ్మెంట్ లీడింగ్ ఎఫిషియెన్సీ, తక్కువ వ్యయంతో ఎక్కువ లాభాన్ని అందిస్తుంది. స్టాఫ్ ట్రాన్స్‌పోర్ట్ నుండి టూరిజం వరకు భారత మొబిలిటీ డైవర్సిటీకి సరిపోతుంది." అని టాటా మోటార్స్ కమర్షియల్ వైస్ ప్రెసిడెంట్ ఆనంద్ ఎస్ తెలిపారు.

## ఆరో పతకం ఆశలు ఆవిరి.. సింధుకు షాకిచ్చిన తొమ్మిదో సీడ్..!



బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో దూసుకెళ్తున్న పీవీ సింధు పోరాటం ముగిసింది. మహిళల సింగిల్స్‌లో పతకంపై ఆశలు రేపిన తెలుగు తేజం అనూహ్యంగా క్వార్టర్ ఫైనల్లో ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఉత్కంఠగా సాగిన పోరులో తొమ్మిదో సీడ్ పుత్రి కుసుమ వర్ధానీ(ఇండోనేషియా) చేతిలో ఐదుసార్లు ఛాంపియన్ అయిన సింధు ఓటమిపాలైంది. దాంతో.. మరోసారి మెగా టోర్నీలో టైటిల్ సాధించకుండానే సింధు ఇంటిదారి పట్టింది.ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో జోరు చూపిస్తున్న సింధు క్వార్టర్ ఫైనల్లో చేతులెత్తేసింది. పదహారో రౌండ్‌లో రెండో సీడ్‌ను చిత్తు చేసిన ఒలింపిక్ విజేత.. ఇండోనేషియా షట్లర్ వర్ధానీకి పోటీ ఇవ్వలేకపోయింది. తొలి సెట్‌లో ఆధిపత్యం చెలాయించిన వర్ధానీ 21-14తో ముందంజ వేసింది. అయితే.. రెండో సెట్‌లో గొప్పగా పోరాడిన సింధు ప్రత్యర్థికి షాకిస్తూ 21-13తో సెట్ గెలిచింది.దాంతో, మ్యాచ్ మూడో సెట్‌కు వెళ్లింది. అయితే.. నిర్ణయాత్మక సెట్‌లో భారత షట్లర్ దూకుడుగా ఆడలేకపోయింది. ఫలితంగా 16-21తో సెట్‌తో పాటు సెమీఫైనల్ బెర్తును చేజార్చుకుంది సింధు. దాంతో, ఈ పోటీల్లో ఆరోసారి ఛాంపియన్‌గా నిలవాలనుకున్న ఆమె కలలు కల్లలయ్యాయి. ఈ టోర్నీలో భారత స్టార్ గతంలో ఒక స్వర్ణం, రెండు రజతాలు, రెండు కాంస్యాలు సాధించింది. జాంగ్ నింగ్ (చైనా) తర్వాత వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో అత్యధికంగా ఐదు పతకాలు గెలుపొందిన రెండో షట్లర్ సింధునే కావడం విశేషం.

**తనీషా, ధ్రువ్ జోడీకి చుక్కెదురు**

మిక్స్‌డ్ డబుల్స్‌లోనూ తనీషా క్రాస్టో, ధ్రువ్ కపిల జోడీ కూడా ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించింది. పదహారో రౌండ్‌లో ఐదో సీడ్ జంటపై సంచలన విజయంతో ఆశలు రేపిన ఈ జోడీ సైతం క్వార్టర్ ఫైనల్లోనే వెనుదిరిగింది. శుక్రవారం హోరాహోరీగా జరిగిన పోరులో నాలుగో సీడ్ జంట చెన్ తంగ్‌జీ, తో ఇవీ(మలేషియా) చేతిలో పరాజయం పాలైంది భారత ద్వయం. దాంతో, ఈ టోర్నీలో పతకం గెలిచిన మూడో భారత జంటగా రికార్డు నెలకొల్పే అవకాశాన్ని చేజార్చుకున్నారు తనీషా, ధ్రువ్.

## కోట్లు పలికిన బ్రాడ్‌మన్ టెస్టు క్యాప్.. దీని ప్రత్యేకత తెలుసా..?



లెజెండరీ ఆటగాళ్ల వస్తువులను అపురూపంగా భావిస్తారు అభిమానులు. తమ స్టార్ క్రికెటర్ల గ్లోవ్స్, క్యాప్, బ్యాట్.. వంటి వాటిని వేలంలో భారీ ధరతో దక్కించుకుంటారు కొందరు. తాజాగా ఆస్ట్రేలియా వెటరన్ డొనాల్డ్ బ్రాడ్‌మన్ టెస్ట్ క్యాప్ రికార్డు ధర పలికింది. యాషెస్ సిరీస్ లో ఈ దిగ్గజ ప్లేయర్ ధరించిన ఈ గ్రీన్ క్యాప్ ను ఆ దేశంలోని జాతీయ మ్యూజియం 4,38,500 ఆస్ట్రేలియన్ డాలర్లు (భారతీయ కరెన్సీలో రూ.2 కోట్లు)కు సొంతం చేసుకుంది.సుదీర్ఘ ఫార్మాట్‌లో బ్రాడ్‌మన్ ధరించిన 11 క్యాప్‌ల్లో ఇది ఒకటి. 1947-47 మధ్య జరిగిన యాషెస్ సిరీస్‌లో సారథిగా వ్యవహరించిన ఈ వెటరన్ ఈ క్యాప్‌తోనే మైదానంలోకి దిగాడు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఇంగ్లండ్‌తో జరిగిన మొదటి టెస్టు సిరీస్ ఇది. సంచలన ప్రదర్శనతో ప్రత్యర్థిని బెంబేలెత్తించిన కంగారూ టీమ్ 3-0తో సిరీస్ గెలుపొందింది. అందుకే ఈ క్యాప్‌ను ప్రత్యేకంగా, జాతి సంపదగా భావిస్తారు ఆస్ట్రేలియన్లు. రూ.2 కోట్లు వెచ్చించి మరీ ఈ స్పెషల్ దక్కించుకుంది కాన్‌బెర్రాలోని మ్యూజియం. ఈ మొత్తంలో మ్యూజియం నిర్వాహకులు సగం, రాష్ట్ర ప్రభుత్వం సగం డబ్బును క్రికెట్ ఆస్ట్రేలియాకు చెల్లించనున్నాయి.'ఆస్ట్రేలియాకు ఆడిన గొప్ప బ్యాటర్లలో ఒకడైన డొనాల్డ్ బ్రాడ్‌మన్ ఒకరు. ఆయన బ్యాగీ గ్రీన్ క్యాప్ మా దేశ సంపద. రెండో ప్రపంచ యుద్ధం మిగిల్చిన విషాదం నుంచి కోలుకోవడంలో ఆస్ట్రేలియన్లకు క్రీడాకారులు పాత్ర మరవలేనిది. మ్యూజియంలో ఈమధ్యే ప్రారంభించిన బ్రాడ్‌మన్ గ్యాలరీలో ఈ క్యాప్‌ను ప్రదర్శనకు ఉంచుతాం' అని మ్యూజియం డైరెక్టర్ క్యాథరీన్ మెక్‌మహోన్ వెల్లడించింది.

# స్పోర్ట్స్

## హర్మన్‌ప్రీత్ హ్యాట్రిక్ గోల్.. చైనాను చిత్తు చేసిన టీమిండియా



: స్వదేశంలో జరుగుతున్న హాకీ ఆసియా కప్ లో భారత జట్టు బోణీ కొట్టింది. ఆరంభ పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ చైనా కు షాకిస్తూ పాయింట్ల ఖాతా తెరిచింది టీమిండియా. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ హ్యాట్రిక్ గోల్స్‌తో చెలరేగగా ప్రత్యర్థిని చిత్తుగా ఓడించింది. సారథి జోరుకు జుగురాజ్ సింగ్ గోల్ కూడా తోడవ్వడంతో 4-3తో మ్యాచ్‌ను ముగించిన టీమిండియా గ్రూప్ ఏ నుంచి అగ్రస్థానంలో నిలిచింది.రాజ్‌గిర్ వేదికగా ప్రారంభమైన ఆసియా కప్‌లో భారత పురుషుల హాకీ జట్టు అదిరే ఆటతో చైనాను మట్టికరిపించింది. గ్రూప్ దశలోని తొలి పోరులో ఆట మొదలైన కాసేపటికే ప్రత్యర్థి జట్టు తొలి గోల్ చేసి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అయినా సరే ఒత్తిడికి లోనవ్వని భారత బృందం టాప్ గేర్‌లో ఆడింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ చైనా డిఫెన్స్‌ను ఛేదిస్తూ హ్యాట్రిక్ గోల్స్ చేశాడు.చైనా ఆటగాళ్లు సైతం మరో రెండు గోల్స్ చేయడంతో స్కోర్లు సమం అయ్యాయి. ఉత్కంఠ నెలకొన్న వేళ.. జుగ్‌రాజ్ సింగ్ బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపడంతో టీమిండియా ఆటగాళ్లు సంబురాలు చేసుకున్నారు. ఈ మెగా టోర్నీలో భారత జట్టు ఛాంపియన్‌గా నిలిస్తే ఈ ఏడాది జరుగబోయే ఎఫ్ఐహెచ్ హాకీ వరల్డ్ కప్ బెర్తు కైవసం చేసుకుంటుంది.